తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
5 ఏప్రిల్ 2026
పేజీలు - 8
Follow :

## గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ స్థలంలో


# అక్రమ సాగు!

- యదేచ్ఛగా వరి పంట వేసిన వైనం...
- పట్టించుకోని జిల్లా, మండల పంచాయతీ, అభివృద్ధి అధికారులు...
- వివాదాస్పదంగా మారుతున్న గ్రామపంచాయతీ స్థలం...
- చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు చేరిన 'పంచాయతీ'...

చెన్నారావుపేట, ఏప్రిల్ 4 ( జనం సాక్షి): గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ కు సంబంధించిన స్థలంలో అక్రమంగా వరి పంటను వేసి సాగు చేస్తున్నారు. ఈ తతంగం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న జిల్లా, మండల పంచాయతీ, మండల అభివృద్ధి అధికారులకు తెలిసిన తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట మండలంలోని కంది గడ్డ తండా గ్రామంలో 2020 అక్టోబర్ 10వ తేదీన అప్పటి గ్రామ సర్పంచ్ గుగులోతు రాజమ్మ కుమారుడు కృష్ణ డంపింగ్ యార్డ్ నిర్మాణానికి సర్వే నెంబర్ 1692లో 15



గుంటల భూమిని గ్రామ పంచాయతీకి అమ్మకం చేపట్టాడు. ఒక గుంట భూమికి రూ.39 వేల చొప్పున 15 గుంటల భూమికి రూ. 5 లక్షల 85 వేలకు అమ్మకం చేపట్టినట్లుగా కాగితం రాసిచ్చాడు.




అంతేకాక గ్రామపంచాయతీ నిధుల నుండి అమ్మకం చేపట్టిన భూమికి సంబంధించిన డబ్బులను కూడా తీసుకున్నాడు. తదనంతరం ఒక గుంటన్నర భూమిలో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని మిగతా 8లో..



# ఉత్కంఠకు తెర

**రామకృష్ణాపూర్, ఏప్రిల్04(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ఉత్కంఠకు శనివారం తెరపడింది. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అధ్వర్యంలో ఎన్నిక సజావుగా జరిగింది. 17వ వార్డు కౌన్సిలర్ గొడిసెల సంధ్యారాణి చైర్మెన్ గా, 22వ వార్డు కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





వార్త మెయిన్ 7లో

## ముల్కనూరు సహకార సంస్థల సందర్శనతో

# గ్రూప్-1 అధికారులకు ప్రత్యక్ష అవగాహన



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 4(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో శిక్షణ పొందుతున్న గ్రూప్-1 సేవా అధికారుల బృందం ముల్కనూరు సహకార సంస్థలను సందర్శించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సహకార రంగం పాత్రపై సమగ్ర అవగాహన పొందింది. డాక్టర్ మర్రి చిన్న రెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు వారాల సమగ్ర ప్రాథమిక శిక్షణలో భాగంగా రెండో విడత శిక్షణార్థులు ఏప్రిల్ 4, 5 తేదీలలో రెండు దశల్లో ఈ పర్యటన చేపట్టారు.

మొత్తం 216 మంది శిక్షణార్థుల్లో మండల అభివృద్ధి అధికారులు, సంక్షేమ అధికారులు, జిల్లా నమోదు అధికారులు లెక్కల పరిశీలన అధికారులు, సహాయ ఖజానా అధికారులు జిల్లా ఉపాధి అధికారులు పరిపాలనా అధికారులు కార్మిక శాఖ సహాయ కమిషనర్లు సహాయ లెక్కల అధికారులు జిల్లా పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ అధ్యయన పర్యటనను రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి,ప్రస్తుతం మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శాంతి కుమారి సూచించారు.గ్రామీణ సహకార సంస్థల పని తీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ముల్కనూరు గ్రామీణ సహకార రుణ మరియు మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ సిబ్బంది సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సేవలు ఉత్పత్తి నుంచి మార్కెట్ వరకు అమలు చేస్తున్న సమగ్ర విధానంపై వివరించారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి శిక్షణార్థులతో ముచ్చటించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం అనంతరం అధికారులు బియ్యం మిల్లు,పత్తి శుద్ధి కేంద్రం,విత్తన శుద్ధి కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనపై స్పందించిన శిక్షణార్థులు రైతుల ఆధీనంలో నడిచే ముల్కనూరు సహకార వ్యవస్థ రైతులకు బలమైన అండగా నిలుస్తూ రైతు ఆధారిత ఆహార ఉత్పత్తి వ్యవస్థకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ పర్యటన తమలో సేవాభావాన్ని పెంపొందించిందని, భవిష్యత్తులో ప్రజాసేవలో వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల రెవెన్యూ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

# 6 నుండి 11వరకు ఆరోగ్య వారోత్సవాలు

- ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 6 నుండి 11వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించాలని, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో హెల్త్ వీక్ కార్యక్రమంపై వైద్య, విద్యా, సంక్షేమ శాఖలు, ఫుడ్ సేఫ్టీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించి, ప్రజలకు అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకు రావడానికి గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్య శాఖతో పాటు విద్యా, సంక్షేమ శాఖలు, పంచాయతి రాజ్ శాఖలు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. 6న ఉదయం ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే తో కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆ రోజు ఉదయం 6.30 గంటలకు ఈట్ రైట్ వాక్ నిర్వహించబడుతుందని తెలిపారు. వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆరోగ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి డా కుమారస్వామి, డిపిఓ శ్రీలత, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వరరావు, ప్రధాన ఆసుపత్రి ఉప పర్యవేక్షకులు డా వెంకటరత్నం, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం

### ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో విఫలం

### రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్ర విమర్శలు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 04 (జనం సాక్షి)**వరంగల్ నగరంలోనీ ఓ సిటీలో గల ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయంలో ప్రదీప్ రావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతోందని ఆయన ఆరోపించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ పనితీరు "కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్టుంది" అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.చట్టసభపై ప్రజలకు విశ్వాసం తగ్గిపోయిందని పేర్కొన్న ఆయన, భూకామాంధులు ప్రభుత్వంతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో దోచుకున్న నిధులను ఇతర రాష్ట్రాలకు తరలించే ఆలోచనల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని విమర్శించారు."హైడ్రా" పేరుతో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని ఆరోపించిన ఈటెల రాజేందర్, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ మేయర్ టి. రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బిజెపి పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 04 (జనం సాక్షి)**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100, ఎస్. బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ లీకేజీ

### వృధాగా పోతున్న తాగునీరు

### పట్టించుకోని గ్రామ సర్పంచ్, మిషన్ భగీరథ అధికారులు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 4 ( జనం సాక్షి):** మండలంలోని చెరువుకొమ్ము తండ గ్రామంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ లీకేజికి గురై త్రాగు నీరు వృధాగా పోతుంది.గ్రామానికి చెందిన భూక్య దేవేందర్ ఇంటి ముందు మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ లీకేజీ కావడంతో గత కొన్ని రోజులుగా త్రాగు నీరు వృధాగా పోతూ రోడ్డుపైకి ప్రవహిస్తోంది. ఈ సమస్య పై స్థానికులు పలుమార్లు గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు తెలిపిన తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవికాలం ఒకవైపు తాగునీటి కోసం జనం ఇబ్బంది పడుతుంటే మరోవైపు ఇలా ప్రధాన పైప్ లైన్ లీకేజికి గురై త్రాగునీరు వృధాగా పోతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పైప్ లైన్ లీకేజికి గురై త్రాగునీరు నిలిచిన ప్రాంతమంతా బురదమయంగా మారి దోమలు వ్యాపించే ప్రమాదం ఉందని ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రధాన పైపులైన్ కు మరమ్మతులు చేపట్టి త్రాగునీరు వృధాగా పోకుండా చూడాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# చెన్నారావుపేటలో ఉచిత చెస్ట్ ఎక్స్-రే కార్యక్రమం

### ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 4 ( జనం సాక్షి):** గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని నిర్వహించిన ఉచిత చెస్ట్ ఎక్స్-రే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి శనివారం చెన్నారావుపేట గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యం మనిషి జీవితంలో అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని, ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సరోజ మాట్లాడుతూ ఈ చెస్ట్ ఎక్స్-రే కార్యక్రమం సోమ వారం నుండి గురిజాల, సూరిపల్లి, పాపయ్యపేట, అమీనాబాద్ గ్రామాలలో కూడా నిర్వహించబడుతుందని అక్కడి గ్రామ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సీహెచ్ఓ భద్రయ్య, సూపర్‌వైజర్ రామేల్, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ జున్నూతుల రామ్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ విధానం మార్చాలని ఎమ్మెల్యేకు వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం మార్చాలని కోరుతూ శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం కారణంగా ధరల పోటీ పెరిగి, మధ్యవర్తులు తక్కువ ధరలకు పనులు దక్కించుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల చేనేత కార్మికులకు తగిన కూలి అందక వారి జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల చిన్న చేనేత సహకార సంఘాలు పోటీలో నిలవలేక ఆర్థికంగా బలహీనపడుతున్నాయని, యువత ఈ వృత్తి నుంచి దూరమవుతున్నారని తెలిపారు. ఇది కొనసాగితే సంప్రదాయ చేనేత వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు న్యాయమైన పారితోషికం కల్పించేలా, సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల మహేందర్, పద్మశాలి సంఘం నాయకులు భాగవతం కుమార్, పెంట వేణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో రన్ ఫర్ జీసస్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబందించిన 50 చర్చిల పాస్టర్లు పాల్గొన్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఆరాధన భక్తి ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున సిలువ వేయబడి మానవులకు పరలోక రాజ్యాన్ని అనుగ్రహించడానికి, మరణాన్ని జయించి, మృత్యుంజయుడై మన కొరకు తిరిగి లేస్తాడని తెలియపరచుటకై ఈరోజు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఏసుక్రీస్తు కోసం పరిగెత్తటం, ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేస్తాడని తెలియపరచటమే రన్ ఫర్ జీసస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీ రోమన్ క్యాథలిక్ చర్చి వద్ద ప్రారంభమై కాల్ టెక్స్, అశోక్ నగర్, రాంనగర్, తిలక్ స్టేడియం, మీదుగా సిఎస్ఐ చర్చి ప్రాంగణం వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆరాధన ఛానల్ యాజమాన్యం, సిఎస్ఐ చర్చ్ ప్రేసిబిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సిహెచ్ అశోక్, వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.




## జ్యోతి బాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే పాఠశాలను కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ అమలు, గ్యాస్ సరఫరా, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. హాలో స్టూడెంట్స్ ఎలా ఉన్నారు? పరీక్షలు ఎలా వ్రాస్తున్నారు ఇప్పటికే 5 పరీక్షలు పూర్తయ్యాయి, ఇంకా రెండు పరీక్షలు మిగిలి ఉన్నాయి. మీరు ఎలా ప్రిపేర్ అవుతున్నారు. అంటూ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు సూచనలు చేస్తూ మంచిగా చదువుకోవాలి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ పాఠశాలలో మీది మొదటి బ్యాచ్ కాబట్టి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కలెక్టర్ బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రహరీ, సిసి కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాలు ఏర్పాటుకు ప్రతిపా దనలు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, డీఈఓ రాజేందర్, ఎస్ ఓ స్వప్న పాల్గొన్నారు.

### పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం చాల అవసరం

**నెరడిగొండ ఏప్రిల్4(జనంసాక్షి):**మండలంలోని పెద్ద బుగ్గారాం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం రోజున గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ జలపత్ జాదవ్ సందర్శించి అక్కడ ఉన్న చిన్నారులకు పోషక పదార్థాలు పౌష్టికాహారం పాలు గుడ్లు అందజేశారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారులు ప్రభుత్వము అందిస్తున్న పౌష్టికా హారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలనిసూ చించారు .అంగన్వాడీ కేంద్రాల ద్వారాఅందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పిల్లల ఎదుగుదలకు సరైన పోషకాహారం చాలా అవసరమని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది ఎంతోఉపయోగపడుతుందని అన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు తమ విధులను నిబద్ధతతోనిర్వహించాలని,గ్రామ ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కవిత వార్డు సభ్యులు సరళ ఆశా వర్కర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధితో ఎమ్మెల్యే చొరవతో నెన్నెల్ లో పేద కుటుంబానికి భారీ ఆర్థిక సహాయం



నెన్నెల్, ఏప్రిల్ 4( జనం సాక్షి)నెన్నెల్ మండలానికి చెందిన గంగిశెట్టి రాజు (తండ్రి: శంకరయ్య) కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 1,40,000/- విలువైన చెక్కును, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చొరవతో కాంగ్రెస్ నాయకులతో కలిసి నెన్నెల్ గ్రామ మాజీ సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు బలమైన ఆర్థిక అండ లభిస్తోందని అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రజల సమస్యలను తనవిగా భావిస్తూ ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన చొరవతో నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు వేగంగా అమలు అవుతూ పేద ప్రజలకు నిజమైన ఉపశమనం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ చెన్నోజీ శంకరయ్య, గట్టు బానేష్, చొక్కాల నగేష్, గట్టు శివలింగయ్య, గడ్డం చెంద్రమోగిలి, గౌడ్ కాంపెల రమేష్, పురాంశెట్టి శ్రీనివాస్, బిర్ర ప్రసాద్, శంకర్ గంగిశెట్టి సతీష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే కృషి వల్ల పేద ప్రజలకు భరోసా పెరుగుతోందని గ్రామస్తులు తెలిపారు.

## మునిపెల్లికి స్వాగత కమాన్ ఏర్పాటు

### గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మునిపెల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు



లక్ష్మణ చందా, ఏప్రిల్ 4, (జనం సాక్షి) మండలంలోని మునిపెల్లి ఎక్స్ రోడ్ వద్ద సర్పంచ్ మరియు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సుమారు 70 వేల రూపాయలతో శనివారం స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. మునిపెల్లిలో శివదత్త సాయినాథ ఆలయం, గోదావరి నది ఒడ్డున గల శివ గణపతి ఆలయం,పురాతన రాతి శివలింగాలు,గీతా శ్రమం ఉండటం వలన అనేక మంది బక్తులు మునిపెల్లికి వస్తున్న సంగతి అందిరికీ తెలిసిందే. ఈ క్రమంలో బక్తులు,సందర్శకుల సౌకర్యార్థం ఈ స్వాగత తోరణం ఏర్పాటు చేసినట్లు మునిపెల్లి సర్పంచ్ మేడిపెల్లి సునీత మరియు గ్రామాభివృద్ధి కమిటి తెలిపింది. అలాగే రాబోవు గోదావరి పుష్కరాలకు కొరకు భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,మాజి సర్పంచులు మేడిపెల్లి గంగాధర్,కమల్ కోట వెంకట్ రెడ్డి,విడిసి సబ్యులు మేదరి భూమేష్ ,దొడ హరీష్,మేడిపెల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు

**ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్**

బెల్లంపల్లి, ఏప్రిల్ 4, (జనంసాక్షి)ఫీజు బకాయిలపై హై కోర్టు తీర్పు సరికాదని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైంది కాదన్నారు. ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టని, హైకోర్టు తీర్పును పున:సమీక్షించాలని కోరారు. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని, ప్రైవేటు యజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పుఇవ్వడం దారుణం అన్నారు. అణగారిన వర్గాల నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులే ఈ పథకం కింద లబ్ధి పొందు తున్నారని, ఈ తీర్పు వల్ల మరింత ఇబ్బందులకు గురి అవుతారని అన్నారు. రాష్ట్రం లో ప్రైవేటు యజమా న్యాలు ఫీజు బకాయిలు రావడం లేదని పేద విద్యా ర్థుల సర్టిఫి కెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నా రని దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహ త్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును పున:సమీక్షించి ప్రభుత్వానికి తక్షణమే ఫీజు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని అన్నారు.




## మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట. ఏప్రిల్ 4 ( జనం సాక్షి )నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సంపేట మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్లతో ,అధికారులతో ఉమ్మడిగా సమీక్షా సమావేశం. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. శనివారం నిర్వహించార్చు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా లో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య ఏర్పడితే అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమన్వయంతో అట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులతో విడివిడిగా చర్చించి, సుదీర్ఘంగా సమావేశం నిర్వహించి, అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్ , పబ్లిక్ హెల్త్ ఈఈ సుచరణ్, ఆర్డీఓ ఉమారాణి , మునిసిపల్ కమిషనర్ భాస్కర్,అన్ని మండలాల తహసీల్దార్లు ,ఎంపీడీలు, మునిసిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

### జిల్లాలో 1, లక్ష 30 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 04(జనం సాక్షి):జిల్లాలోని మొక్క జొన్న రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణం ఇల్లందు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ, సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. జిల్లాలో ఈ సంవత్సరం 1లక్ష 30 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు జరిగిందని, సుమారు లక్ష ఎకరాల మొక్కలు కొనుగోలుకు వస్తున్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు సౌకర్యాలు కల్పిస్తూ వచ్చిన మొక్కజొన్నలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేయాలని, మద్దతు ధర 2400 రూపాయలు చెల్లించాలని రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ఈ-నామ్ విధానం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. పెసర్లు, మినుములు, వేరుశనగ, తదితర పంటల పై రైతులకు అవగాహన కల్పించాలని ఈ పంటల ద్వారా ప్రస్తుతం మార్కెట్లో అధిక ధరలు పలుకుతున్నందున రైతులు లాభాలలో ఉంటారని అన్నారు. అందుకు సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెట్లో అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెట్లో అంతర్గత సౌకర్యాలను అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, ఏ డి ఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ డిఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి, ఉన్నారు.

## నిర్మల్లో 119 మందికి రూ.44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిర్మల్ బ్యూరో ఏప్రిల్ 4: (జనంసాక్షి) నిర్మల్ నియోజకవర్గంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో 119 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.44 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో బాధప డుతున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తు న్నామని పేర్కొన్నారు. అత్యవసర సమ యాల్లో సీఎంఆర్ఎఫ్ సహాయం ప్రజలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సురేందర్ను సన్మానించిన పెరిక సంఘం నాయకులు



మంగపేట ఏప్రిల్ 04( జనంసాక్షి)తిమ్మంపేట గ్రామానికి చెందిన పూజారి సురేందర్ ఇటీవల భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు, పెరిక సంఘం నాయకుడు ముత్తునేని ఆదినారాయణ అధ్యక్షతన చెరుపల్లి పెరిక సంఘం నాయకులతో కలిసి శనివారం ఆ గ్రామంలోని శ్రీ కోదండ రామాయలం ఆవరణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజారి సురేందర్ ఒక మారుమూల తిమ్మంపేట గ్రామంలో పెరికె కులంలో జన్మించి ఈ రోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా నియామకం కావడం ఎంతో సంతోషంగా ఉంది అని ఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చ ముకుందం, అచ్చ వెంకన్న, బరపాటి నర్సింహారావు, అచ్చ నరేష్, సంతసాని భద్రయ్య, అచ్చ రమేష్, రాగం శ్రీనివాస్, అచ్చ జయప్రకాష్, అచ్చ వెంకన్న, ముత్తినేని రాజేశ్వరరావు, దొంగరి నాగేష్, పూజారి రమేష్, పూజారి భాస్కర్, ముత్తినేని సత్యనారాయణ, ముత్తినేని భాస్కర్ రావు, తిప్పని సురేందర్, అచ్చ మహేష్, మంచాల నాగయ్య, మంచాల లక్ష్మయ్య, అచ్చ శ్రీను, పోకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అవివేకంతో మాట్లాడడం సరికాదు

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్

**మంగపేట ఏప్రిల్ 04(జనంసాక్షి)**గత నెల 25 వ రోజున మేడారంలో సమ్మక్క, సారలమ్మ పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడు వివన్ కు జరిగిన ప్రమాదాన్ని బిఆర్ఎస్ నాయకులు రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెడ్ కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అవివేకంతో మాట్లాడడం సరైంది కాదు అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం మానుకోవాలని చిత్తశుద్ధితో ప్రవర్తించాలని వారన్నారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి బాలుడిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మెరుగైన చికిత్స బాలుడికి అందించాలని వైద్యులను ఆదేశించి వైద్య ఖర్చులను కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కానీ బిఆర్ఎస్ నాయకులు ఇలా ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదు



ఇప్పటికైనా తమ పద్ధతులను మార్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు మానుకొని సత్యాలను ప్రజలకు తెలిపే విధంగా వ్యవహరించాలి అని వారు అన్నారు. అంతేకానీ అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజల మన్నలను పొందాలనే ఆలోచనలతో ఇలా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం సిగ్గు చేటు అని వారు హెచ్చరించారు.

# మా భూమి మాకు ఇప్పించండి: సారూ

### కొత్తపల్లి(ఎస్ఎం) రైతుల వేడుకోలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)** :మా భూమి మాకు ఇప్పించండి. సారూ.. అంటూ కొత్తపల్లి(ఎస్ఎం) రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ వేడుకుంటున్నారు. ఈ మేరకు శనివారం బాధిత రైతులు మాట్లాడుతూ భూపాలపల్లి మండలం కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామంలో 1995 సంవత్సరంలో కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామానికి చెందిన బలుగూరి చంద్రావు వ్యవసాయ భూమిని 25 మంది రైతులు కొనుగోలు చేశారు. ఆ భూమిని కొంతమంది సాదాబైనామాలు రెగ్యులర్ చేసుకున్నారు. పట్టా చేసుకోవడం కోసం చాలా రోజులుగా తిరుగుతూ ఇబ్బందులు పడుతుండడం జరుగుతుంది. ఈ క్రమంలో గత 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని పట్టాదారు చందర్ రావు తిరిగి నాకే కావాలని ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని, ఈ విషయంలో తమకు న్యాయం జరిగే విధంగా అధికారులు వెంటనే చొరవ చూపి, చందర్ రావు నుండి మాకు పట్టా చేయించేలా కృషి చేయాలని కోరుతున్నారు. తమ భూమి వద్దకు వెళితే హద్దు రాళ్లను చెదరగొట్టడం జరుగుతుందని, దీంతో 25 మంది రైతులం కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఆర్డీవో హరికృష్ణ, తహసిల్దార్ శ్రీనివాసులను కలిసి ప్రత్యేకంగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఈ మేరకు శనివారం రైతులతో కలిసి సంబంధిత భూమిలో పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఇకనైనా తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భూమి కొనుగోలు చేసిన రైతులు గొర్రె సుధాకర్ రెడ్డి, ముత్యాల సుదయ్య, సరస్వతి, స్వామి, రత్తయ్య, సారంగపాణి, తిరుపతి, ప్రశాంత్, స్వామి, రవి, పద్మ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త...చెరువుల్లో ఈత పిల్లలకు విషాదం కావొద్దు

- ప్రజలు మూఢనమ్మకాలను వీడాలి
- యువత గంజాయికి బానిస కావొద్దు

**ములుగు/వెంకటాపూర్,ఏప్రిల్03(జనం సాక్షి):**-విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న వేసవి సెలవులు రానే వచ్చేస్తున్నాయి.వార్షిక పరీక్షలు దగ్గర పడుడుతుండటంతో స్కూళ్లకు సెలవు ప్రకటించే అవకాశాలు ఉండడంతో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సూచించారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో దాదాపు నెలన్నర పాటు పిల్లలకు సెలవులు ఉంటాయి. సెలవులు వచ్చేయడంతో ఇక పిల్లలు ఊర్ల బాట పడతారని అమ్మమ్మ వాళ్లింటికి లేదా బంధువుల ఇళ్లకు వెళ్తున్నారు. ఇక సెలవుల్లో పిల్లల ఆటకు అంతే ఉండదు. ప్రస్తుతం చదువు కూడా ఏమీ లేకపోవడంతో ఆటల్లో పడుతుంటారు. ఇందుకు పెద్దలు కూడా అడ్డు చెప్పరు. అయితే ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక ఊర్లల్లోకి వెళ్లే చిన్నారులు వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు బావులు, చెరువులు వద్దకు వెళ్తుంటారు. సరదాగా అక్కడ ఈత కొడుతూ ఎండ బారి నుంచి ఉపశమనం పొందుతారు. అయితే బావులు, చెరువుల వద్దకు పిల్లలు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకపోతే సరదా ఆటలో కూడా ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు లేకపోలేదు. ముందుగా జాగ్రత్తలు తీసు కుంటే చెరువుల్లో ఈతకొడుతూ సూపర్‌గా ఎంజాయ్ చేయొచ్చు వనుకుం టారు .ఈతరాని పిల్లలు ఏ మాత్రం



అజాగ్రత్తగా ఉన్న కూడా నీటి మునిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి వారిని పెద్దలు ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలి. ఒకవేళ చెరువుల వద్దకు వెళ్లి ఈత కొట్టాలని పిల్లలు పట్టుబడితే మాత్రం.. వారిని ఒక్కరినే పంపించడకుండా పెద్దవారు కూడా వారి వెంట వెళ్లి జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లల సరదా కుటుంబాల్లో విషాదాన్ని నింపకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేం దుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిల బెడుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించాలి, నరదృష్టి, క్షుద్ర వంటి మూఢాచారాలను తల్లిత ండ్రులు మైనర్ డ్రైవింగ వల్లజరిగే ప్రమాదాలకు మీరే బాధితులవుతారు అన్నారు.

# బడ్జెట్ స్కూళ్లపై బురద చల్లడం సరికాదు

- ముల్కనూరులో శ్రీ చైతన్య స్కూల్ టీచర్లపై ట్రస్మా ఆగ్రహం
- కార్పొరేట్ స్కూల్ కహానీలు నమ్మకండి
- అసత్య ప్రచారాలు నమ్మొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి



**భీమదేవరపల్లి:ఏప్రిల్ 04(జనం సాక్షి)** కార్పొరేట్ పాఠశాలల పేరుతో బడ్జెట్ స్కూళ్లపై దుష్ప్రచారం చేయడం సరికాదని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు కొండబత్తిని రాజేశం బేర యాదగిరి హెచ్చరించారు. ముల్కనూర్ గ్రామంలో పనిచేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల టీచర్లు ఇతర ప్రైవేట్ పాఠశాలలపై అసత్య ప్రచారం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇందిరానగర్ శ్రీ చైతన్యలో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇరుకు గదుల్లో ఉక్కపోత మధ్య పరిమితికి మించి విద్యార్థులను కూర్చోబెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన కొంతమంది టీచర్లు గతంలో పనిచేసిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి మాకు టార్గెట్లు ఉన్నాయి.మీ పిల్లలను మా స్కూల్‌కు పంపండి అంటూ ఒత్తిడి తెస్తున్నారని ట్రస్మా ప్రతినిధులు తెలిపారు. బడ్జెట్ స్కూళ్లలో అర్హతలేని టీచర్లు ఉన్నారని ప్రచారం చేయడం పూర్తిగా అసత్యమని, భీమదేవరపల్లి మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. శ్రీచైతన్యలో కనీస వసతులు లేక పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పాఠశాలలకు మార్చిన సంఘటనలు ముల్కనూర్ గ్రామంలోనే అనేకం ఉన్నాయని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు మా వద్ద ఉన్నాయని, అవసరమైతే ఆధారాలతో బయట పెడతామని స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల తన విద్యా ప్రమాణాలు, ఫలితాలు గురించి చెప్పుకోవడం సహజమే కానీ ఇతర పాఠశాలలపై బురద చల్లడం సరైంది కాదని ట్రస్మా నాయకులు హెచ్చరించారు. వెంటనే దుష్ప్రచారం నిలిపివేయాలని, శ్రీ చైతన్యలో పనిచేసే స్థానిక టీచర్లు వాస్తవాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ట్రస్మా నాయకులు చెప్యాల గోపాల్ రెడ్డి, అచ్చ అశోక్, కాశిరెడ్డి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

# 010 పద్దులో లేని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

### టిఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్



**మహబూబాబాద్, ఏప్రిల్ 04 (జనం సాక్షి):**అన్ని గురుకులాలు , మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు, కేజీబీవీ, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్షా మరియు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహాత్మా జ్యోతిభాపూలే గుమ్ముడూరు పాఠశాలలో మధ్యాహ్నం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ 010 పద్దులో వేతనాలు పొందని గురుకులాలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష మరియు వివిధ పబ్లిక్ రంగ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లిస్తూ నూతన హెల్త్ కార్డ్స్ ను తొలిదశ లోనే వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంబద్ధంగా ఉన్న గురుకుల పాఠశాలల టైమ్ టేబుల్ సవరించాలని, ఆగస్టు నుండి పెండింగ్ లో ఉన్న 8 నెలల డి ఏ ఏరియర్స్ బకాయిలు చెల్లించాలని. పీఆర్సీ గడువు ముగిసి 32 నెలలు గడిచిన పీఆర్సీ రిపోర్ట్ తెప్పించుకోకపోవడం శోచనీయం అని వెంటనే పీఆర్సీ నివేదికను తెప్పించుకుని తెలంగాణ రెండవ పీఆర్సీ ని అమలు చేయాలనీ, పండింగ్ లో ఉన్న డి ఏ లను ప్రకటించాలని, ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నిటిని ఏక కాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి కె రాజశేఖర్, ఎంజేపీ నాయకులు కృష్ణయ్య, వెంకట్ నారాయణ, జిల్లా కార్యదర్శి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు పి ఆంజనేయులు, పాఠశాల కార్యదర్శి శివకుమార్, జాయింట్ సెక్రెటరీలు యాకూబ్, సురేష్, ఉపాధ్యాయులు సంధ్య, శ్రీనివాస్, సురేష్, సునీతా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

### రైతు స్వరాజ్య వేదిక



**మల్హర్,ఏప్రిల్ 04(జనంసాక్షి)**మండలంలోని నాచారం గ్రామానికి చెందిన బండారు దేవేందర్ తండ్రి లింగయ్య ఇటీవలి కాలం లో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.మృతుని భార్య లక్ష్మి చెప్పిన రిపోర్ట్ ప్రకారం గత ఐదు సంవత్సరాల నుండి మూడు ఎకరాల భూమి కౌలు కు తీసుకొని పత్తి, వరి సాగుచేసిన సరైన దిగుబడి రాక దాదాపు ఐదు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక పురుగు మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడని రైతు స్వరాజ్యవేదిక,రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ వారికీ తెలియజేయగ,ఆ సంస్థ ద్వారా యాభై వేయిల రూపాయలతో గొర్రెలను కొని కుటుంబ జీవనోపాధి కోసం అందించారు.జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య మాట్లాడుతూ రైతు ఆత్మ హత్య చేసుకున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 421జిఓ అమలు చేస్తూ ఆరు లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బి. ఐలన్న, సంజీవ్, నర్సయ్య పాల్గొన్నారు.

# ప్రజా సేవలో భాగస్వామ్యం భగవంతుడిచ్చిన వరం



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 04 జనం సాక్షి** తాను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజాసేవ చేయడం కోసమేనని, ప్రజాసేవలో తనకు భాగస్వామ్యం దక్కడం దేవుడిచ్చి న వరమని, ప్రజల దీవెనలతో గ్రామ మొదటి పౌరురాలిగా మొగుళ్ళపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గెలిచిన ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు మనం చేసిన అభివృద్ధి, మన వార్డు, మన గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలని, ఆ ఆత్మీయతే మనం సంపాదించుకునే అసలైన ఆస్తి అని తెలిపారు. గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత నిస్తున్నారని, గ్రామ పంచాయతీకి వచ్చే నిధులతో ఒక ప్రణాళిక బద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించేందుకు అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. మన సొంత డబ్బును ఎలా వాడుకుంటామో..ప్రజాధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుకుంటూ..గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, ప్రజల అండదండలతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. అభివృద్ధి పనుల నిర్వహణలో అందరి సమన్వయంతో ముందుకు సాగుతానని, ముఖ్యంగా త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనలో అందరి భాగస్వామ్యంతో ముందుకు వెళ్లి మంచి ఫలితాలను తీసుకువస్తానన్నారు. వేసవి దృష్ట్యా మంచినీటి కొరత ఏర్పడకుండా జాగ్రత్తలను తీసుకున్నట్లు వివరించారు. ఎన్నికల వరకే రాజకీయాలని, గెలిచిన తర్వాత మనమంతా సేవకులమనే విషయాన్ని గుర్తుంచుకొని ప్రజాసేవ చేయనున్నట్లు ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీనిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను నేరుగా తనకు వినిపించి, సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసినందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం పక్షాన ప్రజలకు చాట్ల విజయ-రవీందర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు

# నాంచారమ్మ జాతరకు సౌకర్యాలు కల్పించాలి



**ములుగు,ఏప్రిల్04(జనం సాక్షి):**-ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మే ఒకటి నుంచి జరగబోయే నాంచారమ్మ జాతరకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర కు శనివారం ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లోకిని రాజు మాట్లాడారు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తో పాటు 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజుల కాలంలో నిర్మించబడిన నాంచారమ్మ ఆలయం (పంచకూటాలయం) నేటి పాలకుల నిర్లక్ష్యానికి శిథిలావస్థలో ఉందన్నారు.2017 సంవత్సరం నుంచి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు.జాతరకు ఇప్పటి వరకు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ మరియు ములుగు జిల్లా కమిటీ సహకారంతో ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈసారి జాతరకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేలా జిల్లా కలెక్టర్,ఐటిడిఏ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.రోడ్డు మార్గం,విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం,పార్కింగ్ వంటి ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి వచ్చే నెల మే 1న జరిగే నాంచారమ్మ జాతరకు కులమతాలకు అతీతంగా వేలాది భక్తులు తరలి వస్తున్నారని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఎరుకల కులస్తులు తరలివచ్చి నాంచారమ్మను దర్శించుకుంటున్నారని అన్నారు.ఆదివాసి ఎరుకల జాతి ఆత్మగౌరవాన్ని, ఉనికిని చాటేలా జాతరను నిర్వహించేందుకు ఎరుకల కులస్తులు ఐక్యంగా కలిసి రావాలని కోరారు.కార్యక్రమంలో ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి,మహిళ జిల్లా అధ్యక్షురాలు పాలకుర్తి ప్రమీల, జిల్లా నాయకులు జగన్నాథం రాంబాబు, జగన్నాథం సాగర్,కూరాకుల సారమ్మ దేవరాయ కృష్ణ, దేవరాయ రేణుక, పాలకుర్తి విజయ పల్లకొండ వెంకటేష్, పల్ల కొండ వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# డెబ్బై ఏళ్ళ చరిత్ర కాలేజిపై తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి);**ఏప్రిల్ 4 నాటికి కళాశాల స్థాపించబడి 70 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. కళాశాలను రంగు రంగుల ముగ్గులతో పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతి గ్రూపు నుంచి ఎంపిక చేసిన 37 మంది అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు, తల్లిదండ్రులను శాలువాలు, బహుమతులతో సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర జే. సంగీత మాట్లాడుతూ "తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. 54 గదులు, అన్ని రకాల సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ కళాశాలను ఎంపిక చేసుకున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కళాశాల నుంచి పట్టా పొందిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు సాధించడం తల్లిదండ్రులకు, కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మొదటి కళాశాల గా పేరుగాంచిన ఈ కళాశాలను ఎంపిక చేసుకోవాలని ఇంటర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది డాక్టర్ అరుణ్ కుమార్, సంతోష్ కుమార్, రమాకాంత్ గౌడ్, చక్రవర్తి, శ్రావణి, శ్రీధర, జోత్స్న, అష్రఫ్ అలీ, రవి కిరణ్, శ్రావణ్ రాథోడ్, ఆనందం, సలేహ,అఫ్రీన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు,

# కుబీర్‌లో ఆధ్యాత్మిక శోభ.. ఏప్రిల్ 7న భారీ 'హిందూ సమ్మేళనం'ఏర్పాట్లను ముమ్మరం చేసిన నిర్వాహక కమిటీ



**కుబీర్, ఏప్రిల్ 04, (జనం సాక్షి):** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న 'హిందూ సమ్మేళనం' కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి సంబంధించి శనివారం హిందూ సమ్మేళన కమిటీ ప్రతినిధులు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి, కుల సంఘాలకు, గ్రామ పెద్దలకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. మంగళవారం సాయంత్రం జరగనున్న ఈ సమ్మేళనానికి కుబీర్ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి హిందూ సమాజం పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భక్తుల సౌకర్యార్థం విఠలేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని చాటాలని వారు కోరారు.

# పాలకుర్తిలో నేడు ధార్మిక హిందూ సమ్మేళనం

**పాలకుర్తి, ఏప్రిల్ 04 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని ఈ నెల 5న (ఆదివారం) హిందూ సమాజాన్ని సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాధ్యుడు దేవగిరి రామన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో బషారత్ ఫంక్షన్ హాలులో హిందూ ధార్మిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యతను బలోపేతం చేయడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా యువతలో సాంస్కృతి, సాంప్రదాయాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# ఘనంగా రన్ పర్ జీసస్ ర్యాలీ




**నూగుర్ వెంకటాపురం ఏప్రిల్ 4(జనం సాక్షి ):**-ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ పురస్కరించుకొని శనివారం జీసస్ సర్వెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ గ్రోమోర్ కంపెనీ నుండి ప్రధాన రహదారిపై మార్కెట్ యార్డ్ వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమంను నిర్వహించారు . పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ముర్రశీ డేవిడ్ మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో ఏసుక్రీస్తు జన్మించారని అందర్నీ సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సూచించారు .ర్యాలీలో ఏసుప్రభు మానవాళికై ఆయన చేసిన త్యాగంను కొనియాడారు .ఆయన జీవితం మానవాళికి ఆదర్శమని తెలిపారు.ర్యాలీలో మండల కేంద్రంలోని సహోదరి సహోదరులు క్రైస్తవ అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు ముర్రశీ డేవిడ్, కార్యదర్శి కే డానియల్, కోశాధికారి సిహెచ్ కొర్నిల్ మండల ఫెలోషిప్ సేవకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థు అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ సతీష్

**చిట్యాల, ఏప్రిల్ 04(జనం సాక్షి ):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ భద్రతపై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ. పోచంపల్లి సతీష్, ఎస్.ఐ-2 హేమలత పాల్గొని, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, విలువైన సమయాన్ని చదువుపై కేంద్రీకరించాలని సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం ప్రమాదకరమని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని హెచ్చరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా ఇబ్బంది పెట్టినా భయపడకుండా వెంటనే డయల్ 100, షీ టీమ్స్ కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. బాల్యం నుంచే చట్టాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎస్.ఐ. పోచంపల్లి సతీష్ పేర్కొన్నారు.



## 2026-2027 బడిబాట కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

### మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి

### మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్




**మహా ముత్తారం ఏప్రిల్ 4 (జనం సాక్షి)**మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మహా ముత్తారం నందు 2026 -2027 సంవత్సరానికి గాను బడిబాట కార్యక్రమం యొక్క పోస్టర్ ఆవిష్కరణ ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శనివారంఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాముత్తారం మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి మరియు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దండు శ్రీనివాస్, పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని చదువుకునే బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ సంవత్సరం కంటే ముందు సంవత్సరానికి గ్రామాలలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ ,ఏపీసీ చైర్మన్ శైలజ,డిటిఎఫ్ మహా ముత్తారం మండల శాఖ అధ్యక్షులు జాటోత్ రాంసింగ్, మహాముత్తారం పిఆర్టియు మండల కార్యదర్శి అజ్మీర రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ మరియు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సాంస్కృతిక విభాగం జోన్ ఇన్చార్జిగా యోగానంద్



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 04 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక విభాగం వరం గల్, నల్గొండ, ఖమ్మం జోన్ ఇన్చార్జిగా వరంగల్ జిల్లా రంగసాయిపేటకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు కొల్లూరి యోగానంద్ నియమించబడ్డారు. ఈ మేరకు సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్ శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలను నాలుగు జోన్లుగా చేశారు. ఈ నాలుగు జోన్ల నుండి ఆరుగురిని నియమించగా వరంగల్ , నల్గొండ, ఖమ్మం జిల్లాల జోన్ కు కొల్లూరు యోగానంద్ ను సాంస్కృతిక విభాగం ఇన్చార్జిగా నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడమే కాకుండా భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సాంస్కృతిక విభాగాలు పనిచేస్తాయని ఈ సందర్భంగా కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా తనను జోన్ ఇన్చార్జిగా నియమించినందుకుగాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాజమౌళి గౌడ్ లకు కొల్లూరు యోగానంద్ కృతజ్ఞతలు తెలిపారు.

## భీమదేవరపల్లిలో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ

**భీమదేవరపల్లి:ఏప్రిల్04(జనం సాక్షి** (ప్రముఖ దళిత నాయకుడు స్వతంత్ర భారత తొలి కార్మిక మంత్రి బాబు జగ్జీవన్ రామ్ (బాబూజీ) 119వ జయంతి వేడుకలు భీమదేవరపల్లిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమం హుస్నాబాద్ క్రాస్ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో 2026 ఏప్రిల్ 5 ఆదివారం ఉదయం 11 గంటలకు జరుగనున్నట్లు విగ్రహ కమిటీ చైర్మన్ పచ్చునూరి కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా దళిత, బహుజన వివిధ ప్రజాసంఘాల నాయకులు కుల,మత రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అదేవిధంగా సర్పంచులు,వార్డు సభ్యులు,మండల కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ సంఘం, గ్రామ పెద్దలు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చాగంటి వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యాము, ఎలుకపెల్లి శ్రీనివాసు, టీచర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నారు. జననేత బాబూజీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని నిర్వాహకులు పేర్కొన్నారు.



## భద్రకాళి చెరువులో పూడిక తీత పనుల్లో వేగం పెంచాలి

### హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**హన్మకొండ, ప్రతినిధి ఏప్రిల్ 4, (జనం సాక్షి) :**భద్రకాళి చెరువులో జరుగుతున్న పూడిక తీత పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇరిగేషన్, కుడా శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ భద్రకాళి చెరువులో పూడిక తీతపనుల పురోగతిని క్షేత్రస్థాయిలోసమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులో మొత్తం ఏడు లక్షల డెబ్బై వేల క్యూబిక్ మీటర్ల పూడిక తీత లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు సుమారు ఒక లక్ష క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించినట్లు తెలిపారు. మిగిలిన పనులను మరింత వేగంగా పూర్తి చేసి మే 15వ తేదీలోగా పూడిక తీత పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శాయంపేటలో జరుగుతున్న భూముల సర్వే పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూములు అక్రమ ఆక్రమణలకు గురికాకుండా కుడా ఆధీనంలో నున్న భూములకు వెంటనే ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్రావు, ఇరిగేషన్ ఈఈ కిరణ్ కుమార్, డీఈ మధుసూదన్, ఏఈ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు,ఏప్రిల్04(జనం సాక్షి):-**జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహి ంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి తహసీల్దార్లు, డిటి లు, ఎంపిఎస్ఓ లు, ఆర్ఐ లతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు,మ్యాప్ తయారీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని,సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని,800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్,ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాశ్, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు మంజుల,ఎస్ఓ లాల్, డిటి లు, ఎంపిఎస్ఓ లు,ఆర్ఐ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించండి

### గూడూరు సీఐ వర్స వినయ్ కుమార్




**గూడూరు,ఏప్రిల్04(జనంసాక్షి):**మండలంలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే 100డయాల్ లేదా పోలీసులకు సమాచారం అందించాలని గూడూరు సీఐ వినయ్ కుమార్ తెలిపారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు గూడూరు మండలంలో ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించే విధంగా గ్రామాలలో సభలు నిర్వహించి అవగాహనా కల్పిస్తున్నామని,ప్రాణ రక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని,హెల్మెంట్ ను అందరు ఉపయోగించేలా సహకరించాలని తెలిపారు. గ్రామాలలో నేరలను అరికట్టెందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా టినేజ్ వయస్సులో యువత గంజాయికి అలవాటు పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,మాదక ద్రావ్యాలకు అలవాటుపడినట్లయితే సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ఇటీవల గాజులగట్టు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెంట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలకు వివరించగా స్థానిక గ్రామస్తుడు కల్లుగీత కార్మికుడు తన రక్షణ కోసం బండిపై హెల్మెంట్ ధరించి కళ్ళు గీయడానికి వెళ్తున్నడని, ఈ కల్లుగీత కార్మికుడిని గ్రామంలో అందరూ ఆదర్శంగా తీసుకోని హెల్మెట్ ధరించాలని గ్రామ ప్రజలను కోరారు.

## పార్టీ సిద్ధాంతాన్ని బలంగా తీసుకెళ్లాలి

**తాండూర్, ఏప్రిల్ 04( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజవర్గంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ - 2026 నాలుగు మండలాలు బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి మండలం కాసిపేట మండలం తాండూరు మండలాలు బెల్లంపల్లి పట్టణంలో మండల ప్రశిక్షణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిభిరంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జి కన్నెబోయిన ఓదెలు అతిధులుగా హాజరై శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం బిజెపి మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... పరమ పూజ మోహన్ భగవత్ గారు తెలిపిన పంచ పరివర్తన గురించి కార్యకర్తలకు వివరించడం జరిగింది. సమాజంలో మన జీవన శైలి గురించి దేశ పౌరిని బాధ్యతలు కుటుంబంలో మన బాధ్యత కార్యకర్తలకు వివరించడం జరిగింది. బిజెపి ప్రధాన కార్యదర్శి ఎనగందుల జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ,జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్, వైద్య శ్రీధర్ మరియు మండల అధ్యక్షులు ధారభరత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హాస్పటల్ తనిఖీలు చేసిన జిల్లా వైద్య ఆరోగ్యం శాఖఅధికారులు



**నర్సంపేట. ఏప్రిల్ 4 ( జనం సాక్షి)** నర్సంపేటలోని ప్రైవేట్ఆసుపత్రులు,కరుణ శ్రీ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి, జనని నర్సింగ్ హోమ్, మరియు వేద స్కానింగ్ సెంటర్ లను తనిఖీ చేసి రికార్డ్స్, రిజిస్టర్స్ పరిశీలించడం జరిగింది . డిప్యూటీ డి ఎం హెచ్ ఓ .ప్రకాష్ శనివారం తెలిపారు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ లేకుండా వివిధ రకాల సేవలు అందిస్తున్న ఆసుపత్రి యజమాన్యమును ప్రశ్నించి తగిన చర్యలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తీసుకుంటామని హెచ్చరించినారు.ఈమధ్య ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు భ్రూణహత్యలు చేస్తున్నట్లు పత్రికలలో ప్రచారం జరుగుతున్నది అలాంటి ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం ముందుగా పర్మిషన్ తీసుకొని దానికి సంబంధించిన గైనకాలజిస్ట్ రేడియాలజిస్టులు మాత్రమే గర్భములో ఉన్న పిండం యొక్క స్థితిని తెలుసు కోవడాని, సమస్యలు ఉంటే సరిచేయడానికి మాత్రమే ఉపయోగించాలని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి భ్రూణహత్యలు చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కొరకు ఎవరు ప్రోత్సహించిన తల్లిదండ్రులు అంగీకరించిన పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు శిక్షకు అర్హులని, వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖను రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ఎస్టాబ్లిష్ చేసి సేవలందించాలని కోరినారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఐ. ప్రకాష్ , ఎం సి హెచ్ డాక్టర్ విజయ కుమార్ గారు, ఎస్ ఓ విజయలక్ష్మి , సి హెచ్ ఓ లీలా. హెల్త్ ఎడ్యుకేటర్ వసంత .యల్ డి కంప్యూటర్ తదితరులు పాల్గొన్నారు

## మన ఫ్రెష్ మిల్క్"డెయిరీ ఔట్లెట్ను ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 4 (జనం సాక్షి)** :హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన “మన ఫ్రెష్ మిల్క్”డెయిరీ ఔట్లెట్ను స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా షాపు యజమానులను, నిర్వాహకులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభినందించారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, స్థానికంగా నాణ్యమైన పాలు, పాలు ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇలాంటి చిన్న వ్యాపారాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు శుద్ధమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడంలో ఇలాంటి డెయిరీ ఔట్లెట్ల పాత్ర కీలకమని, వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారుస్థానిక యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి సాధించేందుకు ఇలాంటి ప్రయత్నాలు ప్రోత్సాహకరమని తెలిపారు.ఈకార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మళ్లీ వాయిదా

**ఖానాపూర్ ఏప్రిల్ 04 (జనం సాక్షి)**ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడోసారి వాయిదా పడింది. శనివారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వాహనకు ఎన్నికల కమిషన్ తేదీ ఖరారు చేయడంతో బిజెపి నలుగురు, బిఆర్ఎస్ ముగ్గురు అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ ముగ్గురు, ఇండిపెండెంట్ ఒక్కరు, కిడ్నాప్ కు గురైన బి ఆర్ ఎస్ అభ్యర్థి, ఎక్స్ అఫీషియో అభ్యర్థిగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మొత్తం 13 మంది సభ్యులు ఎన్నికలకు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా జీవరత్నం వ్యవహరించగా పరిశీలకుడిగా పిఓ యువరాజ్ మర్మద్ వ్యవహరించారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు కూటమిగా ఏర్పడి బిజెపి అభ్యర్థి అంకం మౌనికను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా బిజెపి అభ్యర్థి అంకం మౌనికకు ఏడుగురు సభ్యులు మద్దతు తెలుపగా, కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన చిన్నం సత్యనారాయణకు సైతం ఏడుగురు సభ్యులు మద్దతు తెలుపారని ఎమ్మెల్యే అధికారులను నిలదీయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల సమస్య తలెత్తినదని భావించిన సంబంధిత అధికారులు ఎన్నికలు తదుపరి రోజు ఏప్రిల్



5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు మద్దతు అభ్యర్థులను వెంట తీసుకొని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అక్కడ నుండి వెళ్లిపోగా బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఆందోళనకు దిగారు. కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు నోటీసు ఇవ్వడంతో అభ్యర్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

## యుద్ధప్రాతిపదికన డ్రైన్ లలో పూడిక తొలగింపు చేపట్టాలి

### 29 వ డివిజన్ రఘునాథ కాలనీ లో ప్రత్యక్ష పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 4(జనంసాక్షి)**:నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో గల డ్రైన్ లలో పూడిక తొలగింపు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా శనివారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రఘునాథ కాలనీ ప్రాంతం లో కొనసాగుతున్న పూడిక తీత తొలగింపు ప్రక్రియను మేయర్ ప్రత్యక్షం గా పరిశీలన చేసి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తం గా శానిటేషన్ సంబంధిత డ్రైన్ లలో డిసిల్టేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని ప్రజలు డ్రైన్ లలో ప్లాస్టిక్ బాటిల్ లు చెత్త చెదారం ను వేయకుండా సహకరించి దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు మేయర్ సూచించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, సందీప్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పకడ్బందీగా నిర్వహించాలి



**కాసిపేట ఏప్రిల్ 4 ( జనం సాక్షి )**

జనగణన జనాభా లెక్కలు 2027లను పకడ్బందీగా నిర్వహించాలని మండల అధికారులు సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ తహసీల్దార్, మండల పంచాయతీ,అధికారి, గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందస్తుగా గ్రామల వారిగా హాభిటేషన్ల వారిగా బ్లాక్స్ పైన పంచాయతి కార్యాదర్శులతో,మరియు గ్రామ పాలన అధికారులతో సమావేశమై ఎలా చేయాలి అని దాని పై అవగాహన కల్పించారు. జనాభా లెక్కలు పగద్బందీగా చేయాలని ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని కొరినారు. మండల తాసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్,శేక్ సఫ్దర్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, ఆర్ ఐ శ్వేత, పంచాయతి కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులు, పాల్గొన్నారు

## బొల్లెపల్లి అంగన్వాడి లో అక్షరాభ్యాస కార్యక్రమం

**(జనం సాక్షి)- ఏప్రిల్. 04.04.26. గోవిందరావుపేట** మండలంలోని బొల్లెపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది .తదుపరి ఏ ఎల్ ఎం సి కమిటీని ఏర్పాటు చేసుకొని దాని గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కమిటీలో సర్పంచ్ వార్డ్ మెంబర్ తంగడి ప్రవంతి , వివో లీడర్, కిశోర బాలికలు, ఆశ వర్కర్ ఉన్నారు. అనంతరం సర్పంచ్ సీతారాం మాట్లాడుతూ



అంగన్వాడి సెంటర్లో టీచర్ కల్పన గర్భిణీలకు, పిల్లలకు అందిస్తున్న సేవ లను ప్రశంసించారు .అదేవిధంగా ప్రతిఒక్కరు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని మరియు పౌష్టికాహార విలువల గురించి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు గర్భిణీలు ,ఇతరులు పాల్గొన్నారు.

## బైక్ పోయిన గంట వ్యవధిలోనే దొరకబట్టిన హెడ్ కానిస్టేబుల్ తిరుపతి



**ములుగు/వెంకటాపూర్,ఏప్రిల్04(జనం సాక్షి):-**ద్విచక్ర వాహన బైకు కనిపించకుండా పోయిన గంట వ్యవధిలోని ఫిర్యాదు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి సదురు ద్విచక్ర వాహనాన్ని దొరకబట్టి బాధితునికి అప్పగించిన సంఘటన వెంకటాపూర్ మండలంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన అల్లెపు శీను తన ద్విచక్ర వాహనాన్ని మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో పార్కు చేశాడు. తన పని ముగించుకొని వచ్చేసరికి తన ద్విచక్ర వాహనం కనిపించకుండా పోయింది.దీంతో బాధితుడు అల్లపు శీను వెంటనే పోలీస్ స్టేషన్ను చేరుకొని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ద్విచక్ర వాహనం కనిపించకుండా పోయిన తర్వాత గంట వ్యవధిలోనే బైకును చాకచక్యంగా గుర్తించి బాధితుడికి అప్పగించారు.దీంతో హెడ్ కానిస్టేబుల్ తిరుపతిని ఎస్సై చల్ల రాజు తో పాటు స్థానికులు అభినందించారు.

## గూడెప్పాడ్లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూరు, ఏప్రిల్ 4 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న (మక్కల) కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ పంటను సేకరించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాలనే వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సునంద సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పరికి రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

- **జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు..**
- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లాలో మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ, కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డులో ఉన్న వ్యవసాయ మార్కెట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం సుమారు 1.30 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. దాదాపు 1 లక్ష ఎకరాల పంట కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు కల్పించాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోళ్లు నిర్వహించాలని, క్వింటాల్‌కు 2400 మద్దతు ధర చెల్లించాలని సూచించారు. పెసర్లు, మినుములు, వేరుశనగ వంటి పంటలకు ప్రస్తుతం మార్కెట్లో మంచి ధరలు ఉన్నందున రైతులు ఆ పంటల వైపు మళ్లితే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెట్‌లో అంతర్గత సౌకర్యాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి సరిత, ఏడీఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ స్థలంలో అక్రమ సాగు!

చేపట్టాడు. మిగతా భూమిలో అప్పటినుండి ఇప్పటివరకు యదేచ్చగా వరి పంటను వేస్తూ అక్రమంగా సాగు చేస్తున్నాడని గ్రామస్తులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీకి అమ్మకం చేపట్టిన భూమిలో వరి పంటను సాగు చేయడంతో జిల్లా, మండల పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ మధు జూలై 2025లో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామపంచాయతీకి అమ్మకం చేపట్టిన భూమిలో వరి పంటను వేయకూడదని అందులో గ్రామపంచాయతీ నర్సరీని ఏర్పాటు చేస్తామని నవంబర్ నెలలో గ్రామ సభను ఏర్పాటుచేసి తెలుపగా గ్రామపంచాయతీ కార్యదర్శి మధుతో గుగులోతు కృష్ణ అందులో గ్రామ పంచాయతీ నర్సరీ ఏర్పాటు చేయవద్దని కొంతమందిని తీసుకొని వచ్చి గొడవకు సైతం దిగినట్లు తండావాసులు తెలిపారు. మళ్లీ ఏప్రిల్ 2వ తేదీన ప్రజా పాలన– ప్రగతి పాలన గ్రామ సభను ఏర్పాటు చేయగా దానిని మనసులో పెట్టుకొని పంచాయతీ కార్యదర్శి మధు పై గుగులోతు కృష్ణ అనే వ్యక్తి కుర్చీతో అందరూ చూస్తుండగానే దాడి చేశాడని తండావాసులు ఆరోపించారు. ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం పై పంచాయతీ కార్యదర్శి మధు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో అదేరోజు విధుల్లో ఉన్న తనను తన విధులకు ఆటంకం కలిగించి నాన బూతులు తిడుతూ నేను నిన్ను చంపుతా వదిలిపెట్టను అంటూ వైపు గ్రామస్తులు మరోవైపు అధికారులు చూస్తుండగానే కుర్చీతో తన పై దాడి చేసిన కృష్ణ అనే వ్యక్తిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి మధు తెలిపాడు. ఇప్పటికైనా జిల్లా, మండల పంచాయతీ, మండల అభివృద్ధి అధికారులు తమ నిర్లక్ష్యాన్ని విడనాడి గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ స్థలంలో అక్రమంగా వరి పంటను సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆ భూమి అక్రమనకు గురి కాకుండా చుట్టూ కంచెను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ వివిధ అవసరాలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు, తండావాసులు, పలువురు కోరుతున్నారు.



# బార్ అసోసియేషన్‌లో ఎన్నికైన అధ్యక్షునికి సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూనూరు సురేష్ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గా ఆరెల్లి వెంకటస్వామి గౌడ్ లు ఎన్నికైనందుకు గాను శనివారం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో వారికి పూలమాలవేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కంకటి రాజవీరు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, సంఘం జిల్లా నాయకులు బుర్ర సునిత గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గౌని ఎల్లా గౌడ్, నాగపూరి సమ్మయ్య గౌడ్, బొల్లపల్లి జగన్ గౌడ్, ఏరుకొండ గణపతి గౌడ్, విజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, చుక్క బాలరాజు గౌడ్, జక్కె దేవేందర్ గౌడ్, కోల తిరుపతి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యూరులో ఇందిరమ్మ ఇండ్ల పనుల పరిశీలన

**ఏటూరునాగారం, మార్చి 04(జనంసాక్షి) :** మండలంలోని రొయ్యూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్, ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగిరి మధుబాబు, పోశయ్యలు కలిసి నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. లబ్ధిదారులతో మాట్లాడిన వారు, ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులు, నాయకులు సూచించారు. గ్రామంలో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

# ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 4(జనంసాక్షి):** ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించేందుకు వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని పలు వార్డులు, అత్యవసర విభాగం, ఔట్‌పేషంట్ విభాగం తదితరాలను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భనలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత ఆర్డీఓ సుమా, ఎంజీఎం, కేఎంసి సుపరింటెండెంట్స్ హరీష్ చంద్ర రెడ్డి, సంధ్య, ఫుడ్ సేఫ్టీ అధికారి, డ్రగ్స్ ఐన్స్పెక్టర్, ఆర్ ఎం ఓ లు, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ భూమిలో అక్రమ కట్టడాలు కూల్చివేత



**పాలకుర్తి, ఏప్రిల్ 04(జనంసాక్షి) :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం గుట్టకు ఇరువైపుల అనుమతి లేకుండా నిర్మిస్తున్న కట్టడాలను శనివారం దేవస్థానం అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ గుట్టకు ఇరువైపుల అక్రమంగా ఇళ్లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుంచి పాలకుర్తికి వచ్చి గత పదిహేనేళ్లుగా గుట్టపై డేరాలు వేసుకొని నివసిస్తున్న వారే అదే స్థలంలో ఇప్పుడు పక్కా ఇండ్లు నిర్మిస్తుండడం చట్ట విరుద్ధమని అన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఇళ్లను దేవాదాయ శాఖ సిబ్బంది కూల్చి వేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ వెంకటయ్య, సిబ్బంది రాములు, రమేష్, ఓంప్రకాష్. నవీన్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత



**నస్పూర్(జనంసాక్షి):** శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత అనే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం రోజున మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27 డివిజన్ లో మేయర్ ధరణి మధుకర్ 27వ డివిజన్ కార్పొరేటర్ కొండ్ర రాజేశ్వరి లింగయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ నస్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల రమేష్, కార్పొరేటర్లు అమృత రాజ్ కుమార్, రాచకొండ గోపాలరావు, ఇరగదిడ్ల రవి, ఎంబడి కుమార్ స్వామి, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి...



చెన్నారావుపేట, ఏప్రిల్ 4 ( జనం సాక్షి): ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ కుటుంబాన్ని వరంగల్ జిల్లా పరిషత్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత – మొగిలి తల్లి చిలపాక పోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ చింతకింది వంశీ, బిఆర్ఎస్ గ్రామ అదక్షులు అందె వెంకట్రాములు, గ్రామ ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు నవీండ్ల అనిల్, సీనియర్ నాయకులు ఉడుగుల సాంబయ్య, వట్టె మధుకర్ రెడ్డి, మహమ్మద్ షరీఫ్, యాకుబ్, కాసాని కుమార్, చిలపాక బాబు, యాకయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పోలీసు సేవలు

- ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ తో మరింత చేరువలోకి న్యాయం
- సంఘటన స్థలంలోనే ఎఫ్ఆర్ఐ నమోదు చేసే సౌకర్యం
- హత్య, అత్యాచారం,దోపిడీ వంటి సీరియస్ నేరాల్లో తక్షణ స్పందన
- మహిళలు,వృద్ధులు,గ్రామీణ ప్రజలకు మరింత ఉపయోగకరం

**ములుగు/వెంకటాపూర్,ఏప్రిల్04(జనం సాక్షి):** ములుగు జిల్లా ఎస్పీ సుదీర్ కేకన్ సర్ యొక్క ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా,వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ' విధానాన్ని అమలు చేస్తున్నామని వెంకటాపూర్ ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటాపూర్ చల్ల రాజు మాట్లాడుతూ వెంకటాపూర్ మండల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ,డోర్ స్టెప్ ఎఫ్ఆర్ఐ" విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య, అత్యాచారం, దోపిడీ,చోరీ, కిడ్నాప్,మహిళలు,చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు,ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా,ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ఆర్ఐ నమోదు చేస్తారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ఆర్ఐ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందిని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో




ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు,బాధితులకు తక్షణ సహాయం అందుతుందని,ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని 'ఆన్‌సైట్ ఎఫ్ఆర్ఐ' ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని,ములుగు జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎస్ఐ తెలిపారు.



## ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై ఆర్టీవోకు వినతి పత్రం అందజేత

**పాలకుర్తి, ఏప్రిల్ 04(జనంసాక్షి)** మండలంలోని ప్రైవేటు స్కూల్ యాజమానులు బస్సులను వివాహాలకు, విహార యాత్రలకు పంపిస్తుండడంతో అన్యాయం జరుగుతుందని పాలకుర్తి మండల తుఫాన్ ఓనర్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో జనగాం ఆర్టీవో ఎస్. శ్వేతకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దుగ్యాల సుమన్ రావు. అధ్యక్షుడు మార్గం సారంగపాణి మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్ల యాజమానులు బస్సులను వివాహాలకు, విహార యాత్రలకు అద్దెకు ఇస్తున్నారని దీంతో మా పొట్టకొడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పాఠశాలల సెలవు రోజుల్లో బస్సులను అద్దెకు పంపిస్తున్నారని, దీంతో మాకు ఉపాధి కరువైందని అన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య మల్లేష్, గోనె రాజ్ కుమార్, వంగ అశోక్, వెంకటేష్, నీరటి మధు, బెల్లపూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ల బదిలీ

- పది మంది తహసీల్దార్లు, ముగ్గురు నాయబ్ తహసిల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

**చిట్యాల, ఏప్రిల్ 04( జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పది మంది తహసీల్దార్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు తమకు కేటాయించిన కొత్త స్థానాల్లో విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో చేరిన వెంటనే సంబంధిత చేరిక నివేదికలను సమర్పించాలని స్పష్టంచేశారు. అధికారులు విధుల్లో చేరడంలో ఆలస్యం చేయకుండా, ప్రభుత్వ పరిపాలనా పనులు నిరంతరంగా సాగేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## భోసి ఉన్నత పాఠశాలకు ఐఎఫ్‌పి ప్యానెల్ విరాళం

**భైంసా ఏప్రిల్ 04 (జనం సాక్షి) :**ఇన్ఫినిటీ ఫిన్ కార్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తానూర్ మండలంలోని భోసి ఉన్నత పాఠశాలకు 1.5 లక్షల విలువగల ఐఎఫ్ పి ప్యానలను విరాళంగా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇన్ఫినిటీ ఫిన్ కార్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వారు భోసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి రాజశేఖర్ అధ్యక్షతన శనివారం విద్యాభివృద్ధి మిషన్ – కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విరాళంతో తరగతి గదిలో ఏర్పాటు చేసిన ఐ ఎఫ్ పి పానెల్ ను ఆ సంస్థ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సంస్థ రీజినల్ మేనేజర్ సోమ రామరెడ్డి,ఏరియా మేనేజర్ కర్జల్ దేవీదాస్, మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడం, ఆధునిక సాంకేతిక వనరులను అందించడం వారికి అవసరమైన సహాయం చేయడం ప్రధాన లక్ష్యమని ఈ విధమైన కార్యక్రమాల ద్వారా సమాజంలో విద్యను ప్రోత్సహిస్తూ, భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ సంస్థ విద్యాభివృద్ధి మిషన్ – కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని. ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం గననియంగా



పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. 1.5 లక్షల విలువగల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్ పి) తమ పాఠశాలకు విరాళంగా ఇచ్చినందుకు ఆ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సరోజనమ్మ, గ్రామ సర్పంచ్ పసుల సాగర నాగనాథ్, ఉప సర్పంచ్ సళ్ళ లక్ష్మణ్,విడిసి అద్యక్షులు బాలాజీ,గ్రామ పెద్దలు రాములుసార్ , కిష్టయ్య వీరందరూ సైతం ఆ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు స్కేల్స్ పంపిణీ చేశారు.అలాగే పాఠశాల విద్యార్థులందకి ఫ్రూట్ జ్యూస్ బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధికారులు రీజినల్ మేనేజర్ సోమరామారెడ్డి, ఏరియా మేనేజర్లు పెంటు ప్రఫుల్ కుమార్, కర్జల్ దేవిదాస్,బ్రాంచ్ మేనేజర్లు సోలంకే శివాజీ దాసరి నవీన్ లు క్రెడిట్ మేనేజర్ సత్యం హరి, వారి సిబ్బంది.పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు

**సారంగాపూర్, ఏప్రిల్4 (జనం సాక్షి) :** ఆలూరు గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు పూర్తి అవడంతో ప్రారంభోత్సవానికి మండల ప్రత్యేక అధికారి బాలిక అహ్మద్, పంచాయతీ అధికారి లింగయ్య శనివారం హాజరై ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి లక్ష్మీ కాంతారావు, హౌసింగ్ ఏ ఈ నాగార్జున ఆలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఈర్ల చిన్నయ్య కార్యదర్శి పి లింగయ్య గ్రామ



పరిపాలన అధికారి శ్రీ రహీమ్ పాషా, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ మరియు వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## నీటి కొరత నిర్మూలనకై బోర్లు ఏర్పాటు

**తాండూర్, ఏప్రిల్ 04( జనం సాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగిశంకర్, తాండూర్ సర్పంచ్ ముదిమాడుగుల సురేష్,ఉపసర్పంచ్ సత్యం ఆధ్వర్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి శనివారం రోజున తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల అశోక్ నగర్ మేదరి వాడ కొత్త గుడిసెలు ప్రజలకు రాబోయే ఎండాకాలంలో ఎలాంటి నీటి కొరత లేకుండా బోర్లు వేయించి మోటర్లు దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూరు మండల అధికారులు ఎంఈఓ పంచాయతీ కార్యదర్శి,తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ 6వ వార్డు సభ్యులు పట్టం విష్ణు కళ్యాణ్ 1వ వార్డ్ సభ్యులు పురంశెట్టి అరుణ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంతెన శివకృష్ణ నాయకులు కురాళ్ల శంకర్ నియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు



## డెబ్బై ఏళ్ళ చరిత్ర కాలేజీపై తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** ఏప్రిల్ 4 నాటికి కళాశాల స్థాపించబడి 70 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. కళాశాలను రంగు రంగుల ముగ్గులతో పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతి గ్రూపు నుంచి ఎంపిక చేసిన 37 మంది అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు, తల్లిదండ్రులను శాలువాలు, బహుమతులతో సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర జే. సంగీత మాట్లాడుతూ ' ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మొదటి కళాశాల గా పేరుగాంచిన ఈ కళాశాలను ఎంపిక చేసుకోవాలని ఇంటర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది డాక్టర్ అరుణ్ కుమార్, సంతోష్ కుమార్, రమాకాంత్ గౌడ్, చక్రవర్తి, శ్రావణి, శ్రీధర, జోత్స్న, అష్రఫ్ అలీ, రవి కిరణ్, శ్రావణ్ రాథోడ్, ఆనందం, సలేహ,అఫ్రీన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు,

## 3నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

- ఏప్రిల్ నెల 30 రోజుల వరకు పంపిణీ...
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని



**ములుగు బ్యూరో, ఏప్రిల్04 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని, ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 2 వేలకి పైగా కార్డుదారులకు,ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,490 ఎంటిఎస్ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించి,తగు ఏర్పాట్లు చేసినామని ,దీనిలో భాగంగా ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, అందువల్ల ఏప్రిల్ నెల 30 రోజులూ పంపిణీ ఉంటుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలియపరిచినారు.

## జనం సాక్షి కథనంతో కదిలిన అధికారులు!

**కొత్తగూడ ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లోని ఐటీ డీఏ హెచ్.పి. పెట్రోల్ బంక్ వద్ద నెలకొన్న ప్రమాదకర పరిస్థితులపై జనం సాక్షిలో వచ్చిన "పెట్రోల్ బంక్... ప్రాణాలతో చెలగాటం...!" అనే కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు.?బంక్ ముందు ఎలాంటి అంగళ్ళు, కూరగాయల షాపులు ఏర్పాటు చేయవద్దని ఉన్నతాధికారులు కింది స్థాయి సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా రవాణాకు,ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై వేగంగా స్పందించి చర్యలు తీసుకునేలా చేసిన 'జనం సాక్షి' పత్రికపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పెట్రోల్ బంక్.. ప్రాణాలతో చెలగాటం!